# నిర్గమ కాండము 17వ అధ్యాయము

## హోరేబులోనిబండనుకొట్టగా త్రాగుటకు నీళ్లు

1 తరువాత ఇశ్రాయేలీయుల సర్వసమాజము యెహోవా మాట చొప్పున తమ ప్రయాణములలో సీనుఅరణ్యమునుండి ప్రయాణమై
పోయి రెఫిదీములో దిగిరి ప్రజలు తమకు త్రాగనీళ్లు లేనందున 2 మోషేతో వాదించుచు– త్రాగుటకు మాకు నీళ్లిమ్మనిఅడుగగా మోషే
– మీరు నాతో వాదింపనేల, యెహోవాను శోధింపనేల అని వారితో చెప్పెను. 3 అక్కడ ప్రజలు నీళ్లులేక దప్పిగొని మోషేమీద
సణుగుచు– ఇదెందుకు? మమ్మును మా పిల్లలను మా పశువులను దప్పిచేత చంపుటకు ఐగుప్తులో నుండి ఇక్కడికి తీసికొని వచ్చితిరనిరి.
4 అప్పుడు మోషే యెహోవాకు మొఱపెట్టుచు – ఈ ప్రజలను నేనేమి చేయుదును? కొంతసేపటికి నన్ను రాళ్లతో కొట్టి చంపుదురనెను.
5 అందుకు యెహోవా – నీవు ఇశ్రాయేలీయులు పెద్దలలో కొందరిని తీసికొని ప్రజలకు ముందుగా పొమ్ము; 6 ఇదిగో అక్కడ
హోరేబులోని బండమీద నేను నీకు ఎదురుగా నిలిచెను; నీవు ఆ బండను కొట్టగా ప్రజలు త్రాగుటకు దానిలోనుండి నీళ్లు బయలుదేరు
నని మోషేతో సెలవియ్యగా మోషే ఇశ్రాయేలీయుల పెద్దల కన్నుల యెదుట అట్లు చేసెను. 7 అప్పుడు ఇశ్రాయేలీయులు చేసిన
వాదమును బట్టియు యెహోవా మన మధ్య ఉన్నాడో లేడో అని వారు యెహోవాను శోధించుటను బట్టియు అతడు ఆ చోటికి మస్సా
(శోధించుట) అనియు మెరీబా (వాదము) అనియు పేర్లు పెట్టెను.

**Exodus 17;*The Israelites murmur for water at Rephidim, God sendeth it out of the rock.***
17:1 And all the congregation of the children of Israel journeyed from the wilderness of Sin, after their journeys, according to the
commandment of the LORD, and pitched in Rephidim: and *there was* no water for the people to drink. 17:2 Wherefore the
people did chide with Moses, and said, Give us water that we may drink. And Moses said unto them, Why chide ye with me?
wherefore do ye tempt the LORD? 17:3 And the people thirsted there for water; and the people murmured against Moses, and
said, Wherefore *is* this *that* thou hast brought us up out of Egypt, to kill us and our children and our cattle with thirst? 17:4 And
Moses cried unto the LORD, saying, What shall I do unto this people? they be almost ready to stone me. 17:5 And the LORD
said unto Moses, Go on before the people, and take with thee of the elders of Israel; and thy rod, wherewith thou smotest the
river, take in thine hand, and go. 17:6 Behold, I will stand before thee there upon the rock in Horeb; and thou shalt smite the rock,
and there shall come water out of it, that the people may drink. And Moses did so in the sight of the elders of Israel. 17:7 And he
called the name of the place Massah, and Meribah, because of the chiding of the children of Israel, and because they tempted the
LORD, saying, Is the LORD among us, or not?

## అమాలేకీయులపై విజయము

8 తరువాత అమాలేకీయులు వచ్చి రెఫీదీములో ఇశ్రా యేలీయులతో యుద్ధము చేయగా 9 మోషే యెహోషువాతో – మన కొరకు
మనుష్యులను ఏర్పరచి వారిని తీసికొని బయలువెళ్లి అమాలేకీయులతో యుద్ధము చేయుము; రేపు నేను దేవుని కఱ్ఱను చేతపట్టుకొని
ఆ కొండ శిఖరము మీద నిలిచెదననెను. 10 యెహోషువ మోషే తనతో చెప్పినట్లు చేసి అమాలేకీయులతో యుద్ధమాడెను; మోషే
అహరోను, హూరు అనువారు ఆ కొండ శిఖరమెక్కిరి 11 మోషే తన చెయ్యి పైకెత్తినప్పుడు ఇశ్రాయేలీయులు గెలిచిరి; మోషే తన
చెయ్యి దింపినప్పుడు అమాలేకీయులు గెలిచిరి. 12 మోషే చేతులు బరువెక్కగా వారు ఒక రాయి తీసికొని వచ్చి అతడు దానిమీద
కూర్చుండుటకై దానివేసిరి. అహరోను హూరులు ఒకడు ఈ ప్రక్కను ఒకడు ఆ ప్రక్కను అతని చేతులను ఆదుకొనగా అతని చేతులు
సూర్యుడు అస్తమించువరకు నిలుకడగా ఉండెను. 13 అట్లు యెహోషువ కత్తివాడిచేత అమాలేకు రాజును అతని జనులను గెలిచెను.
14 అప్పుడు యెహోవా మోషేతో నిట్లనెను – నేను అమాలేకీయుల పేరు ఆకాశము క్రింద నుండకుండ బొత్తిగా తుడిచివేయుదును
గనుక జ్ఞాపకార్థముగా గ్రంథములో దీని వ్రాసి యెహోషువకు వినిపించుము. 15 తరువాత మోషే ఒక బలిపీఠమును కట్టి దానికి
యెహోవా నిస్సీ (ధ్వజము) అని పేరుపెట్టి 16– అమాలేకీయులు తమ చేతిని యెహోవా సింహాసనమునకు విరోధముగా ఎత్తిరి గనుక
యెహోవాకు అమాలేకీయులతో తరతరముల వరకు యుద్ధమనెను.

***Amalek overcome, The prayers of Moses.*** 17:8 Then came Amalek, and fought with Israel in Rephidim. 17:9 And
Moses said unto Joshua, Choose us out men, and go out, fight with Amalek: to morrow I will stand on the top of the hill with the
rod of God in mine hand. 17:10 So Joshua did as Moses had said to him, and fought with Amalek: and Moses, Aaron, and Hur
went up to the top of the hill. 17:11 And it came to pass, when Moses held up his hand, that Israel prevailed: and when he let
down his hand, Amalek prevailed. 17:12 But Moses' hands *were* heavy; and they took a stone, and put *it* under him, and he sat
thereon; and Aaron and Hur stayed up his hands, the one on the one side, and the other on the other side; and his hands were
steady until the going down of the sun. 17:13 And Joshua discomfited Amalek and his people with the edge of the sword. 17:14
And the LORD said unto Moses, Write this *for* a memorial in a book, and rehearse *it* in the ears of Joshua: for I will utterly put
out the remembrance of Amalek from under heaven. 17:15 And Moses built an altar, and called the name of it Jehovah-nissi:
17:16 For he said, Because the LORD hath sworn *that* the LORD *will have* war with Amalek from generation to generation.